

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి


మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
ఆదివారం 14 జూలై 2024 పేజీలు 8

# అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, అడిషనల్ అసిస్టెంట్ సెషన్ కోర్టులు ప్రారంభం

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; సంగారెడ్డి జిల్లా కోర్టు ఆవరణలో శనివారంఅదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, అడిషనల్ అసిస్టెంట్ సెషన్ కోర్టు లను తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి , సంగారెడ్డి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి,టి.మాధవి దేవి , హైకోర్టు న్యాయమూర్తి .అనిల్ కుమార్ జూకంటి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి భవాని చంద్ర,జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తో కలిసి ప్రారంభించారు. అంతకుముందు ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర హైకోర్టు న్యాయ మూర్తి టి.మాధవి దేవి , హైకోర్టు న్యాయమూర్తి . అనిల్ కుమార్ జూకంటి ని, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద వారికి సాదరంగా ఆహ్వానం పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి రూపేష్, వివిధ కోర్టుల న్యాయమూర్తులు, జిల్లా సంక్షేమాధి కారిణి లలిత కుమారి,సంగారెడ్డి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ , విష్ణు వర్ధన్ రెడ్డి, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.




# అభివృద్ధికి 20కోట్ల మంజూరు : మంత్రి పోన్నం ప్రభాకర్

## మున్సిపల్ కార్యాలయంలో మంత్రి పొన్నం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన పాలకవర్గం

హుస్నాబాద్, మేజర్ న్యూస్ : హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు బ్యూటిఫికేషన్ జంక్షన్ల సుందరీకరణ కొరకు తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ నిధుల నుండి రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 20 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు పురపాలక సంఘ చైర్ పర్సన్ ఆకుల రజిత శనివారం తెలిపారు. ఈ సందర్భంగా పాలకవర్గం మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. హుస్నాబాద్ పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు పాలకవర్గం తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ అయిలేని అనిత, కౌన్సిలర్లు కొంకటి నళినిదేవి, బోజు రమాదేవి, కోమటి స్వర్ణలత, లావణ్య, చిత్తారి పద్మ , మ్యాదరబోయిన శ్రీనివాస్, బొల్లి కల్పన, వల్లపు రాజు , వాల సుప్రజ, కోఆప్షన్ మెంబర్లు శంకర్ రెడ్డి, ఆయూబ్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# స్థానిక సంక్షేమ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన మెదక్ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ బీరయ్య

రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట పట్టణంలోని స్థానిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఎలుకలు కరిచిన సంఘటనతో స్పందించిన మెదక్ జిల్లా కోఆర్డినేటర్ బీరయ్య వచ్చి పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల కళాశాల చుట్టు తిరిగి ముళ్లపొదలు సెప్టిక్ ట్యాంక్ నుండి వచ్చే పైపులు ఊడిపోతున్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు.దీంతో పైపులైన్లు చెత్త పరిసరాలు వెంటనే బాగు చేయాలని పిల్లల తల్లిదండ్రులు అధికారులను హెచ్చరించారు.వెంటనే స్పందించిన అధికారి మూడు రోజుల్లోగా హాస్టల్ కళాశాలలో ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తామన్నారు. పాఠశాల కళాశాల విజిట్ కోసం రావడం జరిగిందన్నారు. వెంటనే పరిసరాలు శుభ్రం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు సమావేశమై వెంటనే కాంట్రాక్టర్ ఇద్దరు అటెండర్ లను బదిలీ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు అధికారిని డిమాండ్ చేశారు. ఈ విషయంలో చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. హాస్టల్ విద్యార్థులతో చపాతి చేయించడం గిన్నెలు కడిగించడం కోడిగుడ్ల పుచ్చులు తీయించడం బియ్యంలో సన్న ఇసుక రావడం



జరుగుతుందని దీంతో విద్యార్థులు భోజనం చేయలేకపోతున్నారని ఆరోపించారు.రీజినల్ కోఆర్డినేటర్ బీరయ్య తో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. పాఠశాలలోఎన్నో సీసీ కెమెరాలు ఉన్నాయని చెప్పడం మాత్రమే కానీ అక్కడ ఒక్క కెమెరా కూడా లేదని తల్లిదండ్రులు ఆరోపించారు. హాస్టల్లో చెప్పరాని సమస్యలు ఉన్నాయని వారు ఆరోపించారు.వెంటనే సమస్యలు పరిష్కరిస్తారని అధికారి చెప్పడంతో తల్లిదండ్రులు వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు తోపాటు తదితరులు పాల్గొన్నారు

# ఆహారం భద్రతపై నిర్లక్ష్యం వద్దు కల్తీ చేస్తే కఠినచర్యలు తప్పవు

## మహేశం మెడికల్ కాలేజీని ఆకస్మిక తనిఖీ చేసిన ఆహార భద్రతాధికారి




పటాన్ చెరు మేజర్ న్యూస్ ; సంగారెడ్డి జిల్లా లోని చిట్యాల్ గ్రామం నందు వున్న మహేశ్వరి మెడికల్ కాలేజీ కాంటీన్ ను మరియు మూతంగి గ్రామం లో వున్న మహాత్మా జ్యోతిభ పూలే తెలంగాణ వెనుకబడ తర్గత్తుల సాంకేమ గురుకుల పాఠశాల కళాశాల యొక్క కాంటీన్ను ఆహార భద్రత అధికారి అకస్మిత తనికీలు నిర్వహించారు.నాసిరకం ఆహార పదర్దాలను, తేదీ ముగిసిన ఆహార పదార్థాల ను ప్రజలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హోటళ్లు, రెస్టారెంట్లు,బేకరీలు ,ఇతర ఆహార వ్యాపారులను హెచ్చరించారు.ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ఆరోగ్య శాఖ మంత్రి, కమిషనర్ ఆహార భద్రత మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ప్రభుత్వ నిబంధనలప్రకారం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంగారెడ్డి జిల్లా లోని చిట్యాల్ గ్రామం నందు వున్న మహేశ్వరి మెడికల్ కాలేజీ కాంటీన్ ను ఆహార భద్రత అధికారి అకస్మిత తనికీలు నిర్వహించాగా ఫుడ్ హ్యాండ్లర్లు హెడ్ క్యాప్స్ మరియు ధరించి లేకపోవటం, స్టోర్ రూమ్ లోని ముడి పదార్దాలు చిందారావందరగా ఉండటం, క్లీనింగ్ కి వాడే కెమికల్స్ ఆహార ముడిపదార్దాలతో ఉండటం, డస్ట్ బిన్స్ తెర్వబడి ఉండటం, స్టోర్‌లోని ఆహార పదార్థాలు బహిరంగ స్థితిలో ఉండటం గమనించారు. నమూనాలు సేకరించి ల్యాబ్ కి పంపబడ్డీంధీ అని తేలిపారు మరియు నోటీసులు కూడా జారీ చేయడమైనది అని తెలిపారు.మహాత్మా జ్యోతిభ పూలే తెలంగాణ వెనుకబడ తర్గత్తుల సాంకేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల యొక్క కాంటీన్లో తనిఖీలు నిర్వహించగా ఫుడ్ హ్యాండ్లర్లు హెడ్ క్యాప్స్ మరియు అప్రాన్లు ధరించి లేకపోవటం, ఫుడ్ హ్యాండ్లర్లు ధరించిన దుస్తులు అపరిశుభ్రంగా ఉండటం, ఫుడ్ హ్యాండ్లర్లకు మెడికల్ సర్టిఫికెట్స్ లేకపోవటం గమనించారు, ఫుడ్ హ్యాండ్లర్లకు పరిశుభ్రత మీద అవగహన కలిపించినట్టు తెలిపారు.



# హౌసింగ్ సొసైటీ భూముల అవకతవకలపై ఐఏఎస్ కమిటీతో విచారణ జరిపించాలి



## గచ్చిబౌలి ఎన్జీవోస్ ఇండ్ల స్థలాల సాధన సమితి నేతల డిమాండ్

హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : మాజీ మంత్రి అండదండలతో గచ్చిబౌలి భాగ్యనగర్ ముచ్యువల్ ఎయిడెడ్ కో అపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, ఇతర నాయకులు అక్రమాలకు పాల్పడ్డారని గచ్చిబౌలి ఎన్జీవోస్ ఇండ్ల స్థలాల సాధన సమితి ప్రతినిధులు ఆరోపించారు. ఈ సంధర్భంగా శనివారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఏర్పాటు చేసిన ఉద్యోగుల సమావేశంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సమావేశాన్ని సత్యనారాయణ గౌడ్ వర్గీయులు అడ్డకునే ప్రయత్నం చేశారు. దీంతో సమావేశంలో కొద్దిసేపు గందరగోళ వాతావరణం నెలకొంది. సమావేశం నిర్వహిస్తున్న వారిపై దాడి చేసే ప్రయత్నం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని దాడికి యత్నించిన వారిని అడ్డుకుని వారిని అక్కడి నుంచి తరలించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో గచ్చిబౌలి ఎన్జీవోస్ ఇండ్ల స్థలాల సాధన సమితి అధ్యక్షులు పాండురంగరావు మాట్లాడుతూ 2008లో గత ప్రభుత్వం ఏపీఎన్జీఓ(గచ్చిబౌలి) మ్యూచువల్లి ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ(ప్రస్తుతం బీటీ ఎన్జీవో గచ్చిబౌలి మ్యూచువల్లి కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీగా పేరు మార్చబడింది)కి 189.11 ఎకరాల భూమిని శేరిలింగంపల్లిలోని గోపనపల్లి సర్వేనెంబర్ 36, 37 లో కేటాయించడం జరిగిందని తెలిపారు. అట్టి భూమిని ప్లాట్‌ల కింద డెవలప్ చేసి సీనియారిటీ ప్రకారం కేటాయించాల్సి ఉండగా అక్రమాలకు తెరలేపి అనర్హులైన కొందరికి దొడ్డిదారిలో మెంబర్షిప్ ఇచ్చి లాటరీ ద్వారా జూనియర్లకు కేటాయించడం జరిగిందన్నారు. దీనిని వ్యతిరేకించిన కొందరు సీనియర్లు సొసైటీ అక్రమాలపై ప్రశ్నిస్తే వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయడం, లేక మెంబర్షిప్ నుంచి తొలగించడం చేస్తున్నారని తెలిపారు. సొసైటీ డబ్బులతో సత్యనారాయణ గౌడ్, మల్లారెడ్డి, శ్రీనివాసులు అక్రమ ఆస్తులు కూడబెట్టారని ఆరోపించారు. వీరి అవినీతి అక్రమాలపై ప్రభుత్వం విచారణ జరిపించి అర్హులైన సభ్యులకు ప్లాట్లు కేటాయించాలని విజ‘ప్తి చేశారు. అందుకోసం ఐఏఎస్ అధికారి ఆధ్వర్యంలో ఓ కమిటీ నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. త్వరలోనే ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డిని కలిసి భాగ్యనగర్ ఎన్జీవో గచ్చిబౌలిలో జరిగిన అక్రమాలపై సీఎంకి వివరిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ నర్సింగరావు, వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ రావు, జాయింట్ సెక్రటరీ ధన్ రాజ్, ట్రేజరర్ రాజేశ్వరి, ఎక్సక్యూటివ్ మెంబెర్స్ అనిల్ కుమార్, హేమలత రెడ్డి, వెంకటేశ్వర రావు, చంద్రకళ, పద్మరెడ్డి పాల్గొన్నారు.

# పార్టీ మారిన ఎమ్మెల్యేలు దమ్ముంటే వారి పదవులకు రాజీనామా చేయాలి

▶▶ పార్టీలు మారడం కాదు.. రాజీనామా చేసి గెలివాలని డిమాండ్... ▶▶ శేరిలింగంపల్లిలో భారాస ప్రజల కోసం పోరాడుతుంది.. బిఆర్ఎస్ నేత రవీందర్ యాదవ్, టీఅర్ఎస్వి నాయకుడు రవీందర్

చందానగర్,మేజర్ న్యూస్ : భారాసలో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఏమ్మెల్యే ల పైన భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పార్టీ మారిన ఎమ్మెల్యే లు దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి గెలవాలని డిమాండ్ చేశారు. దొంగల్లా పార్టీలు మారడం కాదన్నారు. భారాస నుంచి ఎంత మంది ఎమ్మెల్యేలు పోయినా వచ్చిన నష్టమేమి లేదని రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి వెళ్లే వారికి ప్రజలు త్వరలోనే తగిన బుద్ధి చెబుతారని వెల్లడించారు. ఎమ్మెల్యేలు ఉన్నప్పుడు కూడా నియోజవర్గలోని పార్టీ నేతలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెరుపు వేగంతో భారాస పుంజుకుంటుందని, రానున్న అన్ని ఎన్నికల్లో భారాస సత్తా ఎంటో చూపిస్తామంటూ పేర్కొన్నారు. పదేళ్లు అధికారం అనుభవించిన నేతలకు ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. నియోజకవర్గలలో భారాస నేతలు ఉద్యమకారులు గతం లో వాళ్ల తీరుతో ఎంతో ఇబ్బందులు పడ్డారని వెల్లడించారు. అన్ని డివిజన్ లోనూ కొత్త నాయకులను తయారు చేసుకుంటామన్నారు. యువ రక్తంతో భారాస అన్నింటిని ఎదుర్కొని నిలబడుతుందన్నారు. ప్రజా సమస్యలపై నిలదీస్తామని, ఎంతటి వరకైనా పోరాటం కొన సాగిస్తామంటూ రవీందర్ యాదవ్ వెల్లడించారు.



కేసీఆర్, కేటీఆర్ ఎన్నో అవకాశాలు ఇచ్చారని గుర్తు చేశారు. కేటీఆర్ పై విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోం అని రవీందర్ యాదవ్ హెచ్చరించారు.

# ఘనంగా నూతన తెలంగాణ పీపుల్స్ జేఏసీ ఆవిర్భావ సదస్సు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నూతన తెలంగాణ పీపుల్స్ జేఏసీ ఆవిర్భావ సదస్సును శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. జేఏసీ కన్వీనర్ బీ సీతయ్య అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా పౌర హక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ చీమ శ్రీను లు పాల్గొన్నారు. ప్రొఫెసర్ హ రగోపాల్ చరవాణిలో తన సందేశాన్ని వినిపించారు. సంపద అందరికీ చెందాలని అన్నారు. భూస్వామ్య, బ్రాహ్మణ భావజాలాలు సమాజానికి ప్రమాదకరమని అన్నారు. దురదృష్టవశాత్తు రాజ్య వ్యవస్థ, కార్పోరేట్, మార్కెట్ వ్యవస్థలకు లింకు ఏర్పడి సమాజాన్ని దోచుకుంటున్నారని ఆవేదన చెందారు. సమాజం బలమైన శక్తిగా ఎదగాలని ఆకాంక్షించారు. ఏ దేశంలోనైనా సమాజం చైతన్యవంతంగా ఉంటేనే హక్కులు రక్షించబడతాయని వెల్లడించారు. తెలంగాణలో మరో జేఏసీ ఏర్పడడం పౌర సమాజానికి శ్రేయస్కరమని అభినందించారు. అనంతరం చీమ శ్రీను మాట్లాడుతూ.. సాధించుకున్న తెలంగాణలో జరుగుతున్న ప్రగతి ఫలాలు అందరికీ సమానంగా అందాలని చెప్పారు. చివరగా జేఏసీ కన్వీనర్ సీతయ్య మాట్లాడుతూ... తమ పీపుల్స్ జేఏసీ ఆధ్వర్యంలో 11 డిమాండ్లను పాలకుల ముందు ఉంచుతున్నామని అన్నారు. సామాన్య ప్రజలు, రైతులు, యువకులు, విద్యార్థులు, వ్యవస్థలు వీటిలో మార్పు రావడమే లక్ష్యంగా ప్రభుత్వాలు పనిచేయాలన్నారు. సమాజం పేద ,ధనిక తారతమ్యాలు లేకుండా ప్రగతి పదంలో నడవాలని ఆకాంక్షించారు. ఈ ఆశయాల సాధన కొరకు న్యూ తెలంగాణ పీపుల్స్ జేఏసీ స్థాపన చేయడం జరిగిందని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో ప్రజలను చైతన్య పరిచేందుకు వినూత్న కార్యక్రమాలతో నూతన తెలంగాణ పీపుల్స్ జేఏసీ ముందుకు వెళుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్పు కళామండలి అధ్యక్షులు ఎన్ ఆర్, డాక్టర్ నతనియేలు, టి హనుమాన్లు, టీచర్స్ ఫోరం నాయకులు రాములు, డాక్టర్ అన్నపూర్ణ ,హేమలత తదితరులు పాల్గొన్నారు.

కాప్రా,మేజర్ న్యూస్.. విద్యార్థిలకు పాఠశాల స్థాయినుండి నాయకత్వం లక్షణాలను పెంపోందిం చాలనీ నారాయణ పాఠశాల ఈసిఐఎల్ బ్రాంచ్ ఎజీయం పురుషోత్తమ రెడ్డి పేర్కోన్నారు. శనివారం ఈసిఐఎల్ లోని నారా యణ పాఠశాలలో విద్యార్థులకు ఎన్నికలు కార్యమనికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు నాయకత్వ లక్షణలను పాఠశాల స్థాయిలో విద్యార్థుకులు అందించడమే నారాయణ విద్యాసంస్థ ప్రధాన కార్తవ్యంగా భావించి ప్రతి సంవత్సరం పాఠ శాలలో ఎన్నికలు నిర్వహిస్తున్నన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజ భార్గవి మాట్లాడుతూ విద్యార్థులలో నాయకత్య లక్షణాల గురించాలన్నారు. విద్యార్థులకు చదువుతో పాట సామాజిక అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.



# అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన





మాదాపూర్,మేజర్ న్యూస్ : భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై ఉన్న మక్కువతో విదేశాల్లో ఉన్నప్పటికీ తనకిష్టమైన కూచిపూడి నృత్యంలో ఎంతో మందికి శిక్షణనిస్తూ, నృత్యకారులుగా తీర్చిదిద్దుతున్న నాట్య గురువులు ప్రీతి తాతంబొట్ల మాదాపూర్లోని శిల్పారామంలో తమ శిష్య బృందంతో కలిసి ప్రత్యేక ప్రదర్శనిచ్చింది. దుబాయ్ లో ఉంటున్న ప్రీతి తన్మయి ఆర్ట్ స్టూడియోని ఏర్పాటు చేసి ఎంతో మందికి కూచిపూడి నృత్యంలో శిక్షణనిస్తుంది. కాగా శనివారం శిల్పారామంలో వారాంతపు సాంస్కృతి ప్రదర్శనల్లో భాగంగా శిష్య బృందంతో కలిసి గణేశా పంచరత్న, రామాయణ శబ్దం, స్వాగతం కృష్ణ, అంబాష్టకం, బాలకనకమయ, నంద నందన గోపాల, భోశంభో అంశాలను రామస, లక్ష్మీ, మనోజ్ఞ, ప్రవలిక, వైష్ణవి, వీక్షితా, హ్యాంవిత, లాలనశ్రీ, సాన్విరెడ్డి, ప్రాంజల్, అమత్ర ప్రవలిక, ప్రణవిలతో కలిసి నర్తించారు

# కార్యకర్తల నడుమ ఘనంగా కార్పొరేటర్ వంగా జన్మదిన వేడుకలు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు అభిమానులు, బీజేపీ శ్రేణుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఎల్బీనగర్ నియోజకవర్గం నలు మూలల నుండి పెద్ద ఎత్తున బీజేపీ శ్రేణులు, అభిమానులు కర్మంఘాట్ ఓల్డ్ విలేజ్ లోని ఆయన నివాసానికి చేరుకొని, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ‘మౌనంగా ఎదగమని...’




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః ‘ఉప్‌భోక్తా ఏవం మానవ్ అధికార్ రక్షా సమితి’,తాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలురంగాలకు చెందిన ప్రతిభావంతులకు అవార్డుల ప్రదానం రవీంద్రభారతిలో ఘనంగా జరిగింది. ఆర్యేజైన్,జ్యోతిజైన్ సంస్థ జాతీయ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.రవికుమార్ పాల్గొన్నారు. గొప్పవ్యక్తులు జీవితకథలను స్ఫూర్తిగా తీసుకోవాలని రిటైర్డ్ జస్టిస్ బి.చంద్రకుమార్ అన్నారు. . మౌనంగా ఎదగమని పాటలో ఉన్న ఫిలాసఫీ అర్థం చేసుకోవాలని ,చదువు ఆత్మవిశ్వాసాన్ని, నైపుణ్యాలను, జీవితంలో గెలిచే ధైర్యాన్ని ఇవ్వాలని ఆయన అన్నారు.చిన్నకారణాలకే ఆత్మహత్యల బాట పట్టడం పై రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ ఆందోళన వ్యక్తం చేసారు. కౌన్సిలింగ్ నేడు లోపించడం వల్లే అశాంతి పెరిగిందన్నారు. నాటి ఉమ్మడి కుటుంబాలు గొప్ప కౌన్సిలింగ్ కేంద్రాలుగా ఉండేవాని, ప్రేమ, గౌరవం ఉండేవన్నారు. సోషల్‌మీడియా, హోదా, వ్యాపారీకరణ ,యాంత్రిక మానవసంబంధాలు పెరిగాయని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.దీపక్ , మునేంద్ర, రాజేశ్,శుక్లా, వేద్‌సెహగల్, రాజ్‌కుమార్, గౌతం,భూపేంద్ర, బాబురాం బన్సాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 6న బీసీల చలో పార్లమెంట్‌ను విజయవంతం చేయాలి

## బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య వెల్లడి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్టసభలలో 50% రిజర్వేషన్ల అమలతో పాటు ,రెండు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించాలని కోరుతూ ఈనెల 6న చలో పార్లమెంట్ ఉద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో బీసీ యువజన సంఘం అధ్యక్షులు భరత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. ఈ ఆందోళనకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్, సమాజ్వాది, రాష్ట్రీయ జనతాదళ్, డిఎంకె ,అన్నాడీఎంకే ,జనతాదళ్ తదితర పార్టీలను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. దేశంలో బీసీలకు అన్యాయం జరుగుతుందని, మెజారిటీ ప్రజలను అణిచిపెట్టడం రాజ్యాంగ వ్యతిరేకమని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలో పేర్కొన్న సమానత్వం ,సామాజిక న్యాయం 70 సంవత్సరాల తర్వాత కూడా అమలు కాకపోవడం సిగ్గుచేటు అన్నారు. బీసీలకు విద్య, ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక ,రాజకీయ రంగాల్లో జనాభా ప్రకారం వాటా ఇచ్చే విధంగా బీసీల బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో అన్ని కులాలకు వారి జనాభా ప్రకారం అన్ని రంగాలలో అవకాశాలు కల్పించాలని అన్నారు బీసీలు అంటే ఉత్పత్తి కులాలు మాత్రమే కాదని ,దేశ సంపదను సృష్టించే ఆర్థిక వనరులని వెల్లడించారు. పన్నుల్లో అధిక వాటా శాతం ఉన్న .. బడ్జెట్లో కనీస వాటా దక్కకపోవడం సహేతుకం కాదని ధ్వజమెత్తారు. రాజకీయ రంగంలో బీసీల ప్రాతినిధ్యం 14 శాతానికి దాటలేదని కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గణాంకాలను పరిశీలించాలన్నారు. ఉద్యోగ రంగంలో 9 శాతం, పారిశ్రామిక రంగంలో ఒక శాతం ,సుప్రీంకోర్టు హైకోర్టు జడ్జిలకు ఒక శాతం, ప్రైవేట్ రంగంలోని ఉద్యోగాల్లో ఐదు శాతం ప్రాతినిధ్యం లేదంటే బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని పాలకులు గుర్తించాలన్నారు. కేంద్ర విద్యా ఉద్యోగ రిజర్వేషన్లు జనాభా ప్రకారం 27 నుంచి 56 శాతానికి పెంచాలని, పంచాయతీరాజ్ సంస్థల్లో రిజర్వేషన్లను 22 నుంచి 50% పెంచాలని కోరారు. విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్ ను తొలగించాలని చెప్పారు. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకుంటే దేశాన్ని అగ్నిగుండంగా మారుస్తామని హెచ్చరించారు. ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ చట్టం మాదిరిగా బీసీలకు కూడా ఒక చట్టాన్ని తీసుకురావాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. కేంద్ర స్థాయిలో సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని తెలిపారు. జనాభా లెక్కలలో బీసీ కులాల వారీగా లెక్కలు సేకరించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చకుంటే భవిష్యత్తులో దేశవ్యాప్త ఉద్యమానికి సన్నద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సాట్స్ చైర్మన్ శివసేనారెడ్డికి సన్మానం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :సాట్స్ చైర్మన్ శివసేనారెడ్డికి పిఈటీలు, పి.డి లుసన్మానం హైదరాబాద్' తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ (సాట్స్) చైర్మన్ గా పదవి బాధ్యత స్వీకరించిన కె. శివసేనారెడ్డిని తెలంగాణ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాఘవరెడ్డి ,రాష్ట్ర జూనియర్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బి . లక్ష్మయ్య లు ఘనంగా సన్మానించారు. గచ్చిబౌలిలోని సాట్స్ అథ్లెటిక్స్ స్టేడియంలో శనివారం నూతన చైర్మన్ శివసేనారెడ్డి ప్రమాణస్వీకారం కార్యక్రమంలో భారీ సంఖ్యలో పీఈటీలు, పీడీలు, క్రీడాకారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు , క్రీడ అభిమానులుఆయను ఘనంగా సన్మానించారు.

# సమస్యల పరిష్కారంతోపాటు మౌలిక వసతులు కల్పనకు కృషి : శంభీపూర్ రాజు

దుందిగల్ మేజర్ న్యూస్ : సమస్యల పరిష్కారంతోపాటు మౌలిక వసతులు కల్పనకు కృూఎషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభీపూర్ రాజు అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభిపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.





వి నటేష్ 16వ పుట్టినరోజు వేడుకలు సికింద్రాబాద్ ప్రధాన వార్తలు; 16వ పుట్టినరోజు సందర్భంగా కుమ్మరిగూడ సీనియర్ రాజకీయ నాయకుడు సందీప్ యాదవ్, బన్సీలాల్పేట్ దినేష్, కంటోన్మెంట్ బిజియం శివ యాదవ్, బండిమెట్ ప్రసాద్, విజయ్ కొత్తగిరి ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# బీజేఎంసీని సమస్యలు లేని కార్పోరేషన్‌గా తీర్చిదిద్దుతా

## మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 13) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్లో ప్రజలకు నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ తెలిపారు. ఎప్పకటిప్పుడు జలమండ లి అధికారులతో చర్చించి నీటి సమస్యల పరిష్కారంపై దృష్టి పెడుతున్నామన్నారు. శనివారం కార్పోరేషన్ పరిధిలోని ఎర్రకుంటకు జలమండలి జీఎం, మేనేజర్‌తో కలిసి వచ్చారు. ఈ సందర్భంగా తలెత్తుతున్న నీటి సమస్యపై అధికారులతో మాట్లాడారు. ఈ మేరకు చేపట్టిన చర్చల్లో లైన్‌మెన్‌ను అందుబాటులో ఉండి సక్రమంగా నీటిని అందించేలా చూడాలని అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. కార్పోరేషన్ ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని నీటి సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో మాట్లాడటం జరుగుతుందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే ఎజెండాగా తీసుకొని పని చేస్తున్నామని వివరించారు. అందరికీ మంచినీటిని అందించి సమస్యలు లేకుండా కార్పోరేషన్‌ను తీర్చిదిద్దుతానని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీఆర్వోల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 13) ః వీఆర్వోల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యను శనివారం చేవెళ్ల డివిజన్ వీఆర్వోల సంఘం సభ్యులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఎన్నో ఏళ్లుగా రెవెన్యూలో సేవలందించిన వీఆర్వోలను అటెండర్, స్లీపర్, వంట కూక్, మహిళా జీప్ డ్రైవర్, రికార్డు కీపర్, రికార్డు అసిస్టెంట్, తోటమాళి, టైపిస్ట్, వార్డు ఆఫీసర్, జూనియర్ స్టేనో, సీనియర్ స్టేనో, సీనియర్ అసిస్టెంట్, సూపరిండెంట్‌గా వివిధ శాఖలలో బదిలీ చేయడంతో పదోన్నతులు కోల్పోయామని, 26సంవత్సరాల సర్వీస్ 0సర్వీస్‌గా మారిందని ఆవేధన వ్యక్తం చేశారు. కుటుంబాలను వదిలి వంద కిలోమీటర్ల ఇతర జిల్లాలకు బదిలీ చేశారని, బలవంతపు సర్దుబాటు ద్వారానే ఉద్యోగాలు కల్పించారన్నారు. వీఆర్వోలను అవమానించి ఆర్థికంగా, మానసికంగా, సామాజికంగా తీవ్రంగా నష్టపరిచారన్నారు. ఉద్యోగ హక్కులకు, మానవ హక్కులకు తీవ్ర విఘాతం కలిగించారన్నారు. వీఆర్వోలను మళ్లి రెవెన్యూ శాఖలో విధుల్లోకి తీసుకోవాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో వీఆర్వోల సంఘం డివిజన్ అధ్యక్షులు గోపాల్, సభ్యులు రాఘవేందర్‌రావు, వీరాకుమార్, ప్రసాద్, రాములు, శంకరయ్య, గోపాల్, వెంకటేశ్, నాగేశ్వర్‌రావు, రఘుపతిరెడ్డి, కిష్టయ్య, నర్సింహ్మా, మహ్మద్, లింగం, నాగరాజు ఉన్నారు.

# కొలువుదీరిన శంషాబాద్ ఏబీవీపీ నూతన కమిటీ





శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూలై 13) : శంషాబాద్ ఏబీవీపీ నూతన కమిటీ కొలువుదీరింది. నూతన అధ్యక్షులుగా దిద్యాల సాయిబాబా, కార్యదర్శి చరణదేవ్, సంయుక్త కార్యదర్శులు నవీణ్, శివ, జ్యోతి, మేగన, ఉపాధ్యక్షులు విజయ్, చరణ్, భరత్, భార్గవ్, అనూషలు ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ విభాగ్ కన్వీనర్ సూర్యప్రకాశ్, సంఘటన కార్యదర్శి, పృద్వీరాజ్, జిల్లా కనికవనర్ మహేశ్, ఆల్‌ఇండియా కళామంచ్ కోకన్వీనర్ మణికంత, రాష్ట్ర కోకన్వీనర్ ప్రదీప్, పాల్గొన్నారు.

# బ్రాహ్మణులంతా ఐక్యమత్యంగా ఉండాలి

## –జిల్లా బ్రహ్మణ సేవా సంఘం ఎన్నిక

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 13) ఃబ్రహ్మణులంతా ఐక్యమత్యంగా ఉండాలని రంగారెడ్డి జిల్లా బ్రహ్మణ సేవా సంఘం అధ్యక్షులు మంగు రఘువరున్ అన్నారు. శనివారం చేవెళ్ల శ్రీలక్ష్మివెంకటేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో రిటైర్డ్ జడ్జీ కె.జానకిరామ్ రిటైర్డ్ తహసీల్దార్లు వి.రామారావు, ఎస్.రఘువీర్ పండిత్ పర్యవేక్షణలో రంగారెడ్డి జిల్లా బ్రహ్మణ సేవ సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మంగు రఘువరున్, ప్రధాన కార్యదర్శిగా సృజన్‌కుమార్, ఉపాధ్యక్షులుగా బోర్పట్ల విరాట్ స్వరూప్, కార్యదర్శులుగా రవిశర్మ, ఆర్.వి.సుబ్రమణ్యం, వేలేటి పవన్‌కుమార్‌శర్మ, ఆనంద్‌శర్మ, మహిళా అధ్యక్షురాలు స్వప్నసతీష్, కార్యనిర్వహక కార్యదర్శి నవీన్‌కుమార్ ఎన్నుకున్నారు.

# మైనింగ్ తవ్వకాలను రద్దు చేయాలి : ఏఐకెంఎస్ డిమాండ్

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 13) ఃచేవెళ్ల మండలం అంతారం గ్రామంలో నిర్వహిస్తున్న మైనింగ్ తవ్వకాలను రద్దు చేయాలని ఏఐకెంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.మహేందర్ శనివారం మైనింగ్ తవ్వకాలను పరిశీలించారు. గత 15సంవత్సరాలుగా అంతారం గ్రామంలోని సర్వే నెం.185లో నిర్వహిస్తున్న మైనింగ్ తవ్వకాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తవ్వకాలను జరిపి ఖనిజ సంపదను దోచుకుంటున్నారని మండిపడ్డారు. కాంట్రాక్టర్, అధికారులు కుమ్మక్కై ఇష్టానుసరంగా తవ్వకాలు జరుపుతున్నారన్నారు. గనులు తవ్వడం వల్ల కాలుష్యం ఏర్పడి మానవునిపై ప్రభావం పడుతుందన్నారు. భూగర్భ గనుల తవ్వకాల వల్ల రెండు పొరలు తగ్గి వృక్ష సంపద, మానవునిపై ప్రభావం పడి వివిధ రోగాలు వస్తున్నాయన్నారు. మైనింగ్ తవ్వకాలు నిలిపి గ్రామస్థులకు న్యాయం చేయాలని డిమాండ్‌చేశారు.

# కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయ్యాలి : డి.చంద్రయ్య

శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూలై 13) : కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి వారికి కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని ఏఐటీయుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.చంద్రయ్య డిమాండ్ చేశారు. శనివారం శంషాబాద్‌లో జరిగిన ఏఐటీయుసీ జిల్లా ఆఫీస్ బేరర్ సమావేశాని హాజరైన ఆయన మాట్లాడుతు... రాష్ట్రప్రభూత్వం వెంటనే కనీస వేతన జీఓను విడుదల చేయాలి, కాంట్రాక్ట్ ఉధ్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలన్నారు. 26వే ల జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లాలో వందలాదిమంది కిర్మకులు పరిశ్రమల్లో పనిచేస్తున్నారు వారికి బధ్రత లేకుండా పోయిందన్నారు. సరియైన బధ్రత పరికరాలు లేక ఎంతోమంది ప్రానాలు కోల్పోతున్నారన్నారు. ఏఐటీయుసీ ప్రధాన కార్యద ర్శి పానుగంటి పర్వతాలు మాట్లాడుతు... అసంఘటిత కార్మికులు వేల సంఖ్యల్లోవున్నారు వారందరికి మౌళిక సదుపాయాలు కనీస వేతనం కల్పించాలని అన్నారు. రాబోయే కాలంలో సీఐటీయు ఆధ్వర్యంలో కార్మిక పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పర్వతాలు, జిల్లా అధ్యక్షులు రామస్వామి, జిల్లా కార్యదర్శి దత్తు నాయక్, వనంపల్లి జైపాల్ రెడ్డి, చంద్ర యాదవ్, శ్రీను, సత్యనారాయణ, హరిసింగ్ నాయక్, మల్లేశ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌టిసి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : అరుణాచలగిరి ప్రదర్శన చేయాలనుకునే భక్తుల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ ఒక ప్రత్యేకమైన అధునాతన సూపర్ లగ్జరీ బస్సులను నడపాలని నిర్ణయించినట్లు సిద్ధిపేట డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి శనివారం రోజున పత్రికా ప్రకటన లో తెలిపారు. సిద్దిపేట నుండి ప్రత్యేక,అధునాతన సూపర్ లగ్జరీ బస్సులు ఈనెల 19 నుండి ప్రసిద్ధ,పవిత్ర అరుణాచలం పుణ్యక్షేత్రంలో గిరి ప్రదర్శన చేయాలనుకునే మన సిద్దిపేట మరియు దుబ్బాక పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజల కోసం సూపర్ లగ్జరీ బస్సులు నడిపించబడుతాయని అన్నారు. ఈ బస్సు లు ఈ నెల 19 న సాయంత్రం 4 గంటలకు సిద్దిపేట నుండి వయా హైదరాబాద్ ద్వారా బయలుదేరి ఆంధ్ర ప్రదేశ్ లోని కాణిపాకం విఘ్నేశ్వర స్వామి దర్శనం అయిన తర్వాత వేలూరు శ్రీ మహాలక్ష్మి అమ్మవారి (గోల్డెన్ టెంపుల్) దర్శనం అనంతరం ఈ నెల 20 న రాత్రి అరుణాచలం చేరుకుంటుందన్నారు. ఈ నెల 21 ఆదివారం పవిత్ర పౌర్ణమి రోజు గిరి ప్రదక్షిణ ఉంటుందన్నారు. ప్రదక్షిణ పూర్తయిన తర్వాత ఇదేనెల 21 న సాయంత్రం బయలుదేరి మర్నాడు 22 న శ్రీ జోగులాంబ అమ్మవారి శక్తి పీఠం దర్శనం తర్వాత అదే రోజున రాత్రి సిద్ధిపేట చేరుకుంటుందన్నారు. టికెట్టు ధర ఒక్కొక్కరికి 4200 (పెద్దలకు,కేవలం బస్సు చార్జీ మాత్రమే) ఉంటుందన్నారు. ఆన్ లైన్ ఓ పీ ఆర్ ఎస్ ద్వారా (డబ్లూ డబ్లూ డబ్లూ.టి ఎస్ ఆర్ టి సి ఆన్ లైన్.ఇన్) సర్వీస్ నంబర్:99333 తో టికెట్లు బుక్ చేసుకునే సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. మరిన్ని పూర్తి వివరాలకు డిపో మేనేజర్ 9959226271, ఏ ఏం(టి)7382875119 ని సంప్రదించాలని సూచించారు. భక్తులందరూ అరుణాచలేశ్వరుడిని దర్శించి సకల సుఖాలు పొందవలసిందిగా కోరుతున్నట్లు తెలిపారు.

# శివ పంచాక్షరి మహామంత్ర కోటి జప యజ్ఞ , సామూహిక లింగార్చన శుభారంభం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని వీరశైవ సమాజం, చౌకి మఠం వారి ఆధ్వర్యంలో శ్రీ కాశీ జ్ఞాన సింహాసనాదీశ్వర 1008 జగద్గురువులు డాక్టర్ చంద్రశేఖర శివాచార్య మహాస్వామి వారి సాన్నిధ్యమున తొమ్మిది రోజులపాటు నిర్వహించే శివ పంచాక్షరి కోటి జప యజ్ఞ, సామూహిక లింగార్చన కార్యక్రమం జగద్గురువులవారు నేడు పంచాక్షరి మంత్ర ఉపదేశంతో కార్యక్రమం శుభారంభం చేశారు. సామూహికంగా నిర్వహించే పంచాక్షరి మహామంత్ర జపం ఎంతో ఉత్కృష్టమైనదని, ఇలాంటి జపయోగంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని ఇలాంటి అవకాశం సదాశివపేట భక్తులకు దక్కింది అని జగద్గురువులు అన్నారు. ఇలాంటి సామూహిక ఆధ్యాత్మికమైన కార్యక్రమాల వల్ల లోకమంతా సుభిక్షంగా సుఖసంతోషాలతో విరాజిల్లుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం, చౌకి మఠం అధ్యక్షులు చీల మల్లన్న, ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథం, కోశాధికారి పులు మామిడి వీరేశం, గౌరవ అధ్యక్షులు బోడగామ శ్రీశైలం, సమాజం గౌరవ సభ్యులు, అర్చక పురోహితులు, భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి భక్తులందరికీ కూడా అన్నప్రసాద అవతరణ లింగైక్య తోట శరణమ్మ-సదాశివుడు పటేల్ మరియు తోట మాణిక్యమ్మ- శంకరప్ప పటేల్ వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు.

# డంపు యార్డుతో వార్డు ప్రజలకు నానా అవస్థలు

## కలెక్టరేట్లో ఫిర్యాదు చేసిన కౌన్సిలర్ చంద్రయ్య



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు గాంధీనగర్లో డంపు యార్డుతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని స్థానిక కౌన్సిలర్ చంద్రయ్య జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో డంపు యార్డు వల్ల కలుగుతున్న నష్టాలపై కలెక్టర్ కార్యాలయంలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.డంపు యార్డ్ సమీపంలో నివసించే ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని వాపోయారు. డంప్ యార్డ్ వల్ల దుర్వాసన దోమల బెడద తో పాటు చెత్తాచెదారాన్ని కాల్చడం ద్వారా పొగ వెలువడుతుండడంతో స్థానిక ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే డంపు యార్డును మరోచోటికి తరలించాలని జిల్లా అధికారులకు కౌన్సిలర్ చంద్రయ్య విజ్ఞప్తి చేశారు.

# సీజనల్ వ్యాధులపట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

## బొల్లారం మునిసిపల్ చైర్మన్ కొలన్ రోజా బాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మునిసిపల్ పరిధిలోని11 వ వార్డు లో వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని బొల్లారం మున్సిపల్ చైర్మన్ కొలన్ రోజా బాల్ రెడ్డి అన్నారు.మున్సిపల్ పరిధిలోని పలు కాలనీ లలో ప్రజలకు, ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు వైద్య శిభీరాలు శనివారం రోజు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఇళ్ల ముందు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పారిశుద్ధ్య పనులను ఎప్పటికప్పుడు చేపట్టేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాధిక, డాక్టర్ భవాని , పి హెచ్ సి భారీ,మున్సిపల్ వైద్య సిబ్బంది, శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్,ఆశ వర్కర్లు,స్థానిక కాలనీ వాసులు శ్రీనివాస్ రాజు,పాల్గొన్నారు.

# గుట్కా విక్రయాలు చేపడితే ఉపేక్షించేది లేదు

## బొల్లారం సిఐ గంగాధర్
## మూడు షాపుల్లో భారీగా గుట్కా పట్టివేత
## సిసిఎస్ టీం సభ్యులతో కలిసి విస్తృత తనిఖీలు



జిన్నారం మేజర్ న్యూస్:అక్రమంగా గుట్కాలు, పొగాకు కైని నిల్వచేసి విక్రయాలు చేపట్టిన లేదా రవాణా చేసిన ఉపేక్షించేది లేదని బొల్లారం సిఐ గంగాధర్ హెచ్చరించారు.శనివారం బొల్లారం జ్యోతి నగర్ లో ఉదయం 10:30 గంటలకు విశ్వసనీయ సమాచారం మేరకు సిసిఎస్ టీం సభ్యులతో కలిసి సిఐ గంగాధర ఆధ్వర్యంలో పలు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో మూడు షాపులలో భారీగా గుట్కా సంచులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.స్థానిక దత్తు అనే వ్యాపారి షాపులో 2 లక్షలు, రాజేష్ షాపులో 80వేలు, అంకుర్ అగర్వాల్ షాపులో 70 వేల విలువైన గుట్కా సంచులను పోలీసులు స్వాధీనం చేసుకొని స్టేషన్కు తరలించారు.ఈ సందర్భంగా సిఐ గంగాధర్ మాట్లాడుతూ అక్రమంగా విక్రయాలు చేపడుతున్న దత్తు, రాజేష్ అంకుర్ అగర్వాల్ అనే వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే దత్తు అనే వ్యక్తిపై రెండు కేసులు నమోదైనట్లుగా వెల్లడించారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చూస్తూ ఊరుకోమన్నారు.కార్యక్రమంలో సిసిఎస్ టీం సభ్యులు రేఖీయ నాయక్, శ్రీనివాస్, ఎస్ఐ దశరథ్ పోలీస్ సిబ్బంది విజయేందర్, చంద్రశేఖర్, సంజు సమ్మయ్య నాయక్ రవి, నాగేశ్వరరావు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# 6 క్వింటాళ్ల నకిలీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ స్వాధీనం




కంది మేజర్ న్యూస్ ; సంగారెడ్డి జిల్లాకంది మండలం జల్కల్ గ్రామంలో 6 క్వింటాళ్ల నకిలీ అల్లం, వెల్లుల్లి పేస్టును స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సిఐ అశోక్ తెలిపారు. కంది మండలం ఇంద్రకరణ్ పోలీస్ స్టేషన్ లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నమ్మదగిన సమాచారం మేరకు తనిఖీ చేయగా పోలీసులు ఫుడ్ సేఫ్టీ అధికారులతో పేస్టుని టెస్టింగ్ కోసం ల్యాబ్ కు పంపించారు. అది నాసిరకం పేస్ట్ అని రిపోర్ట్ వచ్చింది. దీంతో వసీం ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి సుమారు 600 కిలోల నాసిరకం అల్లం వెల్లుల్లి పేస్ట్ స్వాధీనం చేసుకున్నారు. ప్రజలు ఎక్కడైనా ఏదైనా కల్తీ జరుగుతున్నట్టు తమకు తెలిస్తే వెంటనే సమీప పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో ఇంద్రకరణ ఎస్సై విజయ్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కడుపు మాడినా... కర్తవ్యం మరవని కార్మికుడు



మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : ప్రభుత్వాలు మారినా పంచాయితీ కార్మికుల బతుకులు మారడం లేదు. గ్రామ పంచాయితీ కార్మికులకు వేతనాలు సకాలంలో ప్రభుత్వాలు చెల్లించకపోవడంతో కార్మికులు దయనీయ పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు.కార్మికులు పనిచేయక పోతే గ్రామాలు పట్టణాలు ఏ పరిస్థితులలో ఉంటాయో ప్రభుత్వాలకు,ప్రజాప్రతినిధులకు,ప్రజలకు తెలిసే ఉంటుంది.శుభ్రత పరిశుభ్రతలో పోటీ పడుతూ కుటుంబాలను సైతం లెక్కచేయకుండా పని చేసే కార్మికులకు సమయానికి వేతనాలు చెల్లించక పోవడం విడ్డూరం.మొదటి తారీఖు నాడే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నామంటూ గొప్పలు ప్రచారం చేసుకునే కాంగ్రెస్ ప్రభుత్వానికి కార్మికులకు కూడా నేలనెలా జీతాలు చెల్లించాలనే సోయి లేదా అంటూ ప్రచారం సాగుతోంది.రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాలను ప్రభుత్వం విస్మరించరాదంటూ పలు అభిప్రాయాలు వెలువడుతున్నాయి. కార్మికులతో వెట్టి చాకిరి చేయించు కోవడం తగదు అంటూ విమర్శలు వచ్చిపడుతున్నాయి.ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్ జీతాలు చెల్లించి ప్రతి నెలా మొదటి తారీఖు రోజే వేతనాలు చెల్లించాలనే డిమాండ్ లు ఉన్నాయి.

## కార్మికుని అవేదన

మండల కేంద్రంలో గ్రామ పంచాయితీ కార్మికునిగా పనిచేస్తున్న పరశురాం శుక్రవారం రోజున చనిపోయిన మూగ జీవిని తొలగిస్తూ మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ తన ఆవేదనను వ్యక్తీకరిస్తూ కన్నీరు పెట్టాడు.గత ఆరు నెలలుగా జీతాలు లేక పస్తులు ఉండవలసి వస్తుందని అవేదన వ్యక్తం చేశారు. కడుపు మాడినా కర్తవ్యం మరువలేదంటూ తెలిపారు.చెత్త పేరుకుపోయినా , మురికి కాలువలు నిండిపోయినా, వీధులలో మూగ జీవులు మరణించినా మొదటగా గుర్తు చేసేది కార్మికులనేనని అటువంటి కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించకపోవడం ఏమిటని మండిపడ్డారు.ఇప్పటికైనప్రభుత్వం స్పందించి కార్మికులకు జీతాలు సకాలంలో చెల్లిస్తూ ఆదుకోవాలని కోరారు.

# బీరప్ప బస్తీలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

## స్వయంగా పరిశీలించిన చైర్మన్ కొలన్ రోజా బాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు బీరప్ప బస్తిలో శనివారం ఉదయం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వార్డులోని రోడ్లు శుభ్రం చేసి, పిచ్చి మొక్కలు తొలగించారు,రోడ్డు పక్కల వృధాగా పోసిన మట్టిని తొలగించారు.రోడ్డు మధ్యలో ఏర్పడిన గుంతలను నీరు నిలవకుండా జెసిబి తో మట్టి పోయించారు.అదేవిధంగా వర్షాకాల నేపథ్యంలో తీసుకుంటున్న జాగ్రత్తలను మున్సిపల్ చైర్మన్ రోజా బాల్ రెడ్డి స్వయంగా వార్డులో పర్యటించి పరిశీలించారు. కార్యక్రమంలో కాలనీవాసులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమం కోసం ఇష్ట జూనియర్ కళాశాల

## ఇష్ట కాలేజ్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం




సంగారెడ్డి మేజర్ న్యూస్ ; విద్యార్థుల సంక్షేమం కోసం ఇష్ట జూనియర్ కళాశాల విధులు నిర్వహిస్తుందని ఇస్తా గ్రూప్ డైరెక్టర్ వినోద్ అన్నారు శనివారం నాడు ఇష్ట కాలేజీలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఆరోగ్య శిబిరంలో జనరల్ హెల్త్ చెకప్, డెంటల్ చెకప్ మరియు మెంటల్ హెల్త్ ఎగ్జామినేషన్ వైద్య పరీక్షలు నిర్వహించారు .గోకుల్ వెంకటేశ్వర హాస్పిటల్స్ మరియు గౌతమి డెంటల్ హాస్పిటల్ నుండి ఆరోగ్య నిపుణులు తమ అద్భుతమైన సేవలను అందించారు. ముఖ్య అతిథి డాక్టర్ శ్రీహరి మరియు అతిథి డా.ఎన్.రాజచైతన్య శిబిరంలో పాల్గొని విద్యార్థుల ఆరోగ్య సమస్యలపై ప్రసంగించారు.ఇష్ట జూనియర్ కళాశాల డైరెక్టర్ వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ఇష్ట గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్ల అంతిమ లక్ష్యం పిల్లల శారీరక మానసిక సమగ్రఅభివృద్ధి. అని విద్యార్థుల సంక్షేమం కోసం ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలియచేసారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి వైద్యులతో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ,విద్యార్థులు, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్రిబుల్ ఐటీ విద్యార్థినికి దేవా ఆర్థిక ప్రోత్సాహం




కొండపాక: మేజర్ న్యూస్ : పేదరికం విద్యకు అడ్డు రాకూడదని పేదరికంలో ఉన్న విద్యార్థిని ఆదుకోనీ, విద్యార్థులను చదువులో ప్రోత్సహించాలని దుద్దెడ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బొజ్జ రాజు అన్నారు. శనివారం దుద్దెడ ప్రభుత్వ పాఠశాలలో చదివి త్రిబుల్ ఐటీ బాసరకు ఎంపికైన దుద్దెడ గ్రామానికి చెందిన పబ్బోజు విజయలక్ష్మి-ఆచారీ ల కూతురు పబ్బోజు రక్షితకు దుద్దెడ ఉద్యోగుల సంఘం(దేవా) రూ .10 వేల 5 వందల ఆర్థిక సహాయం అందించారు. ఇటీవలే పదోన్నతులు పొందిన దేవా సభ్యులైన పొన్నం శ్రీనివాస్,గున్నాల శ్రీనివాస్ లను దేవా సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు బొజ్జ రాజు మాట్లాడుతూ పేదరికాన్ని జయించి ఉన్నతంగా చదివి బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపిక కావడం హర్షించదగిన విషయమని తెలిపారు. అలాగే ఈ విద్యార్థినిని ఆదర్శంగా తీసుకొని మిగతా విద్యార్థులు చదువులో రాణించాలని సూచించారు. అనంతరం రక్షిత కు దేవా సభ్యుడు కుకునూరుపల్లి విద్యుత్ శాఖ ఏఈ తాళ్ల రాజేంద్రప్రసాద్ రూ.2 వేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవా సభ్యులు తాళ్ల రాజేంద్రప్రసాద్, నర్ర సంతోష్ ,రాధాకృష్ణ, బింగి భాస్కర్, బాకి ప్రభాకర్, ఈశ్వర్, హరికిషన్, శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్



రాయికోడ్, మేజర్ న్యూస్ ; వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులకు ఆశీర్వదించిన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కర్ రాయికోడ్ మండలంలోని మహబత్ పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మణ్ కుమార్తె విశాలాక్షీ విజయ్ కుమార్ వివాహం శనివారం నాడు మండల కేంద్రమైన మనూర్ లో రంగ రంగ వైభవంగా వివాహ వేడుక జరిగింది ఈయొక్క వివాహ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు అనంతరం ఏర్పాటు చేసిన విందు భోజనం కార్యక్రమంలో పాల్గొన్నారు ఈయొక్క కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కర్ రాయికోడ్ మండలం కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు జి అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నరసింహులు, మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్, రవికుమార్ పాటిల్,నాయకులు పాండు, నాగయ్య, పత్రు ,బాల్ రాజ్, వినయ్ కుమార్ సురేష్, మరియు బంధుమిత్రులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు

# నిర్మల జగ్గారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఏకే ఫౌండేషన్ అధ్యక్షులు అబ్దుల్ ఖదీర్



రామచంద్రపురం మేజర్ న్యూస్ : టిజిఐఐసి చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన నిర్మల జగ్గారెడ్డి ఏకే ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదీర్ హైదరాబాద్ లో వారి కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ గని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, చాంద్ పాషా షేక్ అబ్దుల్ కయుం తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైకి సన్మానించిన ఏఎంసీ మాజీ చైర్మన్ ఎసయ్య

రాయికోడ్, మేజర్ న్యూస్ ; ఇటీవలే నూతనంగా నిధులు స్వీకరించిన ఎస్సై జి కిష్టయ్య గారికి శుక్రవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎసయ్య అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు



### గోల్కొండలోని శ్రీజగదాంబిక మహంకాళి అమ్మవారి బోనాలను

# ప్రశాంతంగా జరిగేందుకు పటిష్ఠమైన చర్యలు

### ప్రిన్సిపల్ సెక్రెటరి శైలజ రామయ్యర్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః గోల్కొండ కోటలోని చారిత్రాత్మకమైన శ్రీజగదాంబిక మహంకాళి అమ్మవారి దేవాలయంలో ఆదివారం జరిగే ఆషాడ మాసం మూడో బోనం సమర్పణ బోనాల ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా వివిధ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం గోల్కొండ కోట ఆవరణలో పోలీస్,రెవెనూ,విద్యుత్, ఆర్. అండ్ బి.,దేవాదాయ,వైద్య,మున్సిపల్,అగ్ని మాపక శాఖల అధికారులతో ప్రత్యేకంగా ఆమె సమీక్షా సమావేశం నిర్వహించి, సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి ఆలయానికి విచ్చేసే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు. ఏలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు నిరంతరం బందోబస్తును పర్యవేక్షించాలని, ఆర్. అండ బి. శాఖ అధికారులు,భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా బారికేట్లను ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా టాయిలెట్స్‌ను ఏర్పాటు చేయాలని, అగ్ని మాపక శాఖ అధికారులు ఫైర్ ఇంజన్లు,వైద్య ఆరోగ్య శాఖ అంబులెన్స్‌లు సిద్దంగా ఉంచాలని ఆమె సూచించారు. విద్యుత్ శాఖ రెప్పపాటుకూడ విద్యుత్ సరఫరాకు ఏలాంటి అంతరాయం కలుగకుండ విద్యుత్ సరఫరా చేయాలని, సి.సి. కెమెరాలద్వారా అనుక్షణం పరిస్థితిన పర్యవేక్షించాలని,బల్దియా అధికారులు,దేవస్థాన పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా, రెవెన్యూ శాఖ ఏర్పాట్లను పర్యవేక్షించాలని ఆమె సూచించారు. బోనాలు ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ కమీషనర్ హన్మంతరావు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,నగర అదనపు కమీషనర్ విక్రమ్‌సింగ్ మాన్, డిప్యూటీ పోలీస్ కమీషనర్ చంద్రమోహన్, ఉత్సవ కమిటీ చైర్మన్ కాంత అర్వింద్ మహేష్‌కుమార్,దేవాలయ కమిటీ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరాజు కోవెల,గోల్కొండ డివిజన్ ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్,గోల్కొండ మండల తహసిల్దార్ దండు అహల్య తదితరులు పాల్గొన్నారు.

### వయో వృద్ధుల సమస్యలను ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేలా త్వరలో ప్రత్యేక వెబ్ పోర్టల్‌ను ప్రారంభిస్తాం-జిల్లా కలెక్టరు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః వయో వృద్ధులు ఏదుర్కొంటున్న సమస్యలను రానున్న రోజుల్లో ఆన్‌లైన్‌లో నేరుగా దరఖాస్తు చేసుకునేలా త్వరలో ప్రత్యేకంగా వెబ్ పోర్టల్‌ను ప్రారంభిస్తామని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. వయో వృద్ధుల ఆస్తి వివాదాలకు సంబంధించి జిల్లాలో 200 పై చిలుకు కేసులను పరిష్కరించామని,సీనియర్ సిటిజన్ కేసులు పరిష్కారంలో హైదరాబాద జిల్లా ఉన్నత స్థానంలో ఉందన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా వయో వృద్ధుల సంక్షేమ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో వయో వృద్ధులకు ఏలాంటి ఇబ్బందదులు కలుగకుండా తమ ఆస్తులకు సంబంధించిన సమస్యలను ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేవిధంగా ప్రత్యేకంగా వెబ్ పోర్టల్‌ను జిల్లాలో ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు. జిల్లాలో వయో వృద్ధుల సంక్షేమంకోసం తీసుకున్న వివిధ చర్యలను వివరించారు. జిల్లాలో ఉన్న అన్ని వృద్ధాశ్రమాలను దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనుసంధానం చేసి,వివిధ రకాల జబ్బులకు చికిత్స చేయనున్నట్లు ఆయన చెప్పారు. జిల్లాలో ఉన్నటువంటి అన్ని వృద్ధా ఆశ్రమమలు యాజమాన్యాలతో ఒక ప్రత్యేక సమావేశంను ఏర్పాటుచేసి,వారు ఇస్తున్న సేవలను ,సౌకర్యాల గురించి తెలుసుకుంటామని,అంతేకాకుండా వృద్ధ ఆశ్రమలను సరియైన పద్ధతిలో నిర్వహించేవిధంగా తగిన సూచనలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వయో వృద్ధుల సంక్షేమ అధికారి ఏ. రాజేందర్,జిల్లా వైద్యాధికారి డా. వెంకటి,ఏ.సి.పి. ఆంజనేయులు,సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో దశరథ్ సింగ్, బల్దియా పి.ఓ. అలీం,ప్రియదర్శిని,తివారి తదితరులు పాల్గొన్నారు.

# పాత బస్తీలో కొలువైన బీబీకా ఆలంను సందర్శించి, దట్టీలను సమర్పించిన నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః మొహార్రం పండుగను పురస్కరించుకుని శనివారం నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా పలువురు నగర పోలీసు ఉన్నతాధికారులతోకల్సి పాతబస్తీలోని చారిత్రాత్మకమైన బీబీకా ఆలంను సందర్శించి, అక్కడ ప్రత్యేకంగా పీర్లకు దట్టీలను సమర్పించి,ప్రత్యేకంగా ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీబీ కా ఆలం నిర్వాహకులు ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్‌కు ఘన స్వాగతంపలికి,ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా నగర అదనపు సి.పి. విక్రమ్ సింగ్ మాన్, నగర ట్రాఫిక్ అదనపు సి.పి. పి. విశ్వ ప్రసాద్, సౌత్ జోన్ డి.సి.పి.,నగర ట్రాఫిక్ డి.సి.పి.,తదితర ఇతర పోలీసు అధికారులతోకల్సి మొహార్రం పండుగ రోజున పాతబస్తీలో నిర్వహించే అంబారీ ఊరేగింపు రూట్ ర్యాలీ మార్గంను పూర్తిగా పరిశీలించి,ఊరేగింపు సందర్భంగా ఏలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకో కుండా గట్టీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని, విధి నిర్వహణలోనున్న తమ పోలీసులకు ఊరేగింపు నిర్వాహకులు, స్థానికులు, మైత్రి,పీస్ కమిటీ సభ్యులుకూడ పూర్తిగా సహకరించాలన్నారు.

# అన్నదానం



ఆర్‌కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బసవతారకం హాస్పటల్లో 400మందికి అన్నదానం నిర్వహించారు. డైరెక్టర్ రంజిత్ కుమార్ కుమారుడు విశ్వక్సేన మొదటి పుట్టినరోజును పురస్కరించుకుని ఈ అన్నదానం నిర్వహించారు. **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

### తెలంగాణ రాష్ట్ర నూతన డి.జి.పి. జితేందర్‌ను కలిసిన టి.ఎన్.జి.ఓ.స్ యూనియన్ కేంద్ర సంఘం ప్రతినిధి బృందం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః తెలంగాణ రాష్ట్ర నూతన డి.జి.పి.గా జితేందర్ నియామకం కావడంపట్ల టి.ఎన్.జి.ఓ.స్ యూనియన్ కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీల ప్రతినిధి బృందం మర్యాద పూర్వకంగాకల్సి ఆయనకు శాలువాకప్పి ఫ్రూట్స్‌ను అందజేసి శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డి.జి.పి. కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులతోపాటు వివిధ ఆఫీసుల్లో పనిచేసిన ఉద్యోగులకు తగిన భద్రత కల్పించాలని వారు కోరారు. అందుకు డి.జి.పి.జితేందర్‌గారుకూడ సానుకూలంగా స్పందించి,మీరు ప్రభుత్వానికి –ప్రజలకు వారధిగా పనిచేయుచున్నందున మీకు కావల్సిన భద్రత కల్పించడ తమ బాధ్యతఅని వారు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్,సెంట్రల్ యూనియన్ అసోసియేట్ ప్రెసిడెంట్ సత్యనారాయణగౌడ్,సిటీ ఆఫ్ స్ హైదరాబాద్ అధ్యక్షులు శ్రీకాంత్,భాగ్యనగర్ హౌజింగ్ సోసైటీ సభ్యులు మల్లారెడ్డి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..కాప్రా డివిజన్ లోని నాయక్ నగర్ బంజారా కాలనీలో వీధి దీపాల రిపేరు పనులు శనివారం అధికారులు చేపట్టారు, డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి గత గురువారం కాలనీలో పాదయాత్ర చేపట్టి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీ సమస్యలపై కార్పొరేటర్ ప్రత్యేక దృాఎష్టి సారించి, సమస్యల పరిష్కారానికి కృాఎషి చేస్తున్నారు దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ కాలనీ కాంగ్రెస్ నాయకులు విట్టల్ నాయక్ కార్పొరేటర్ స్వర్ణ రాజుకు ధన్యవాదాలు తెలిపారు



హస్తినాపురం డివిజన్ పరిధిలోని ద్వారక నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన క్లియర్ వ్యూ ఆప్టికల్ షాప్ ను స్థానిక కార్పొరేటర్ బానోతు సుజాత నాయ క్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలకు సరసమైన ధరలకు నాణ్యమైన కంటి అద్దాలను అందించాలని షాపు యాజమాన్యానికి సూచించారు... కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్....

# రథయాత్రను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

## – యాత్ర నిర్వాహణ వ్యవస్థా ప్రముఖులు పాపిశెట్టి రాము





ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 13):ఆమనగల్లు పట్టణంలో శుక్రవారం హైద్రాబాద్ కూకట్‌పల్లి ఇస్కాన్ దేవాలయ సౌజన్యంతో నిర్వహించిన పూరి జగన్నాధ్ రథయాత్రను విజయవంతం చేసిన ప్రజలు, అధికారులు, అనధికారులు, భక్తులు, నాయకులందరికి రథయాత్ర నిర్వాహణ వ్యవస్థా ప్రముఖులు పాపిశెట్టి రాము ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అయ్యప్పకొండ నుండి మార్కండేయ స్వామి ఆలయం వరకు వైభవంగా సాగిన స్వామివారి రథయాత్రకు ఆమనగల్లుతో పాటు సమీప మండలాలైన మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్, వెల్దండల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన అశేక ప్రజానీకానికి స్వామివారి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు శుక్రవారం నిర్వహించిన పూరి జగన్నాధ్ రథయాత్ర విజయవంతంపై శనివారం పాపిశెట్టి రాము మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ రథయాత్రకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండ పకడ్భందీ చర్యలు చేపట్టిన పోలీసు అధికారులు, కృషిచేసిన వాలీంటీర్లతో పాటు బతుకమ్మలు , కోలాటాలతో రథయాత్రకు ప్రత్యేక శోభ తెచ్చిన మహిళలు, భక్తులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాబోవు రోజుల్లో ప్రజలందరి ఆధరాభిమానాలతో స్వామివారి కార్యక్రమాలను మరింత వైభవంగా నిర్వహించేలా కృషిచేస్తామని ఆయన పేర్కొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం : డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 13) : అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా పూర్తి చేయడమే ప్రధాన లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం కార్పోరేషన్ పరిధిలోని శాంతినగర్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను డిప్యూటీ మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యతను ఇస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ఇప్పటికే కోట్ల రూపాయల పనులను దశలవారిగా కార్పోరేషన్‌లో పూర్తి చేశామన్నారు. మరిన్ని సమస్యలను గుర్తించి వాటిపై సమగ్రంగా చర్చించి పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో 16 వ వార్డు కార్పొరేటర్ తనయుడు టింకురెడ్డి, నాయకులు దశరథ్, కుమార్ యాదవ్, కాలనీ అధ్యక్షుడు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జై జగన్నాథ రథయాత్ర



మణికొండ, మేజర్ న్యూస్(జులై 13)ః మణికొండ మున్సిపల్‌లోని పంచవటి కాలనీ రామాలయం దగ్గర నుండి జై జగన్నధ రథయాత్ర శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఇస్కాన్, బ్లాజం కిడ్స్ మరియు రామాలయం ట్రస్టు ఆద్వర్యంలో ప్రారంభించగా ముందుగా బాల బాలికల చేత భగవద్గీత శ్లోకాలు ఆటపాటలతో జగన్నాధ రథయాత్ర గురించి వివరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్‌చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచవటి కాలనీ అధ్యక్షుడు సీతారాం దూళిపాళ, రామాలయం ట్రస్టు అధ్యక్షులు లక్ష్మీనారాయణ, రామారావు, భీమ్‌రెడ్డి, పుల్లారావు, మూర్తి, శివ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# పేదల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరం

## –వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 13) ఃఉచిత వైద్య శిబిరం పేదల ఆరోగ్యం పరిరక్షణకు దోహదపడుతాయని చేవెళ్ల మండల వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఊరెళ్ల, మొండివాగు గ్రామాల్లో పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈశిబిరంలో వివిధ రోగాల నుంచి బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ మాట్లాడుతూ.... వర్షాకాలం కావడంతో సీజనల్‌వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షపు నీళ్లు ఉండడం వల్ల దోమలు స్వైర విహారం చేస్తాయని తెలిపారు. డెంగ్యూ, మలేరియా వంటి రోగాలు వస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య శిబిరాల్లో ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో రోగాన్ని గుర్తించి వైద్యం చేసుకోవచ్చన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ జహంగీర్, ఉపసర్పంచ్ వితలయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు సునుగంటి కుమార్, నాయకులు క్యాసాని ప్రభు, ఎండీ రఫిక్, అబ్జల్, మాజీ వార్డు సభ్యులు మల్లేష్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# బీఆర్‌ఎస్ కుటుంభ సభ్యులారా మనోస్థైర్యాన్ని కోల్పోవద్దు

## –శంషాబాద్ మాజీ ఎంపీపీ జయమ్మశ్రీనివాస్



శంషాబాద్, మేజర్ న్యూస్ (జూలై 13) : రాజేం ద్రనగర్ నియోజ క వర్గ బీఆర్‌ఎస్ పార్టీలో ఇటీవల చోటు చేసు కుంటున్న పరిణామాలపై శంషాబాద్ మాజీ ఎంపీపీ బీఆర్‌ఎస్ సీనియర్ నాయ కులు జయమ్మశ్రీనివాస్ తనదైన శైలిలో స్పందించారు. బీఆర్‌ఎస్ పార్టీలో పదవులు అణుభవించి పార్టీ కష్ట కాలంలో పార్టీకి వెన్నుపోటు పొడిచి పార్టీకి ద్రోహం చేయడం సమంజసమా...? ప్రజలు ఇలాంటి నాయకులను గమనిస్తున్నారు. ఇలాంటి వారికి సరియైన సమయంలో తగిన బుద్ధి చెబుతారన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ ఏ ఒక్క వక్తి వల్లనో ఎర్పడిందికాదు తెలంగాణ ఉధ్యమ స్ఫూర్తితో పటిష్టంగా వుందన్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సమానమే అంత మాత్రాన బీఆరెస్ పార్టీ పని అయిపోయిందనడం మూర్కత్వమే అవుతుందన్నారు. సింహం ఒక అడుగు వెనక్కి తగ్గిందంటే దాని వెనకాల ఎంత బలమైన శక్తి వుందో తెలుసన్నారు. రాజకీయ పార్టీలో స్వలాభం కోసం కిందరు వస్తారు పోతారు కానీ బీఆర్‌ఎస్ ఒక శక్తి దాన్ని ఎవరు కదిలించలేరన్నారు. రాజేంద్రనగర్ కుటుంభ సభ్యులారా ఎవరూ అధైర్యపడనవసంలేదు రాబోయే రోజులు కేవలం బీఆర్‌ఎస్ పార్టీవేనన్నారు. బీఆర్‌ఎస్ మల్లీ అధికారం సాధించడం ఖాయమన్నారు. నిరంతరం అబద్దాలు చెప్పి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభూత్వం తప్పిదాలను ప్రజా సమస్యలను ఎండగడుతు ప్రజలోకి వెళ్లి ప్రజా ఉధ్యమాలు చేసి ప్రజల పక్షాన పోరాడుతామన్నారు. కొందరు వ్యక్తులు పోయినంత మాత్రాన బీఆర్‌ఎస్‌కి కలిగే నష్టమేమీలేదన్నారు. బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజాబలం మెండుగా వున్నారు. రాబోయే రోజులు కేవలం బీఆర్‌ఎస్ పార్టీకే వున్నాయన్నారు.

# స్పోర్ట్స్ అథారిటి చైర్మన్‌కు ఎమ్మెల్యే కసిరెడ్డి అభినంధనలు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 13): స్పోర్ట్స్ అథారిటి చైర్మన్‌గా పదవీ ప్రమాణస్వీకారం చేసిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డిని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శనివారం పర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి, కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన శివసేనారెడ్డిని పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినంధించారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రీడాభివృద్ధికి, యువ క్రీడాకారులకు ప్రోత్సాహమందించి తెలంగాణకు జాతీయ, అంతర్జాతీయస్థాయిల్లో గుర్తింపు తెచ్చేలా కృషిచేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. ఆయన వెంట కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయులకు వీడ్కోలు...

★ బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి : గ్రామ పెద్దలు



మంచాల, మేజర్ న్యూస్ (జులై 13) : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు జగన్, జయమ్మ, రాజమల్లయ్య, కేశవరావు, రాఘువేందర్‌లకు శనివారం గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజమేనని, పని చేసిన చోట మంచి పేరు సంపాదించుకోవాలన్నారు. విద్యార్థుల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించి వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేసిన ఉపాధ్యాయులకు బదిలీలు జరుగుతాయన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తాను చనిపోతూ నలుగురికి ప్రాణదానం

## కుటుంబ సభ్యులు పెద్ద మనసు ఆశ్రునయనాలతో షేర్ శంకర్ అంత్యక్రియలు



నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ ప్రమాదవశత్తు కిందపడి తీవ్రగ గాయపడి చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచిన విశ్రాంత లైన్ ఇన్స్పెక్టర్ తాను చనిపోతూ మరో నలుగురికి ప్రాణదానం చేశారు కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామానికి చెందిన షేర్ శంకర్ టీఎస్పీడీసీ ఎల్ లో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్గా నాలుగు నెలల క్రితం పదవి విరమణ పొందారు రెండు రోజుల క్రితం బాచుపల్లి లోని వారి స్వగృహంలో ఉండగా బీపీ ఎక్కువ కింద పడిపోయి గాయపడ్డారు కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాదులోని కిమ్స్ వైద్యశాలకు తరలించారు కోమాలోకి వెళ్లడంతో వెంటిలేటర్ పై ఉంచి చికిత్స అందించారు పరిస్థితి విషమించడంతో శుక్రవారం తుది శ్వాస విడిచారు ఆయన అవయవాలు దానం చేయడం ద్వారా మరికొందరికి ప్రాణదానం చేయవచ్చని కిమ్స్ వైద్యులు కుటుంబ సభ్యులకు సూచించారు భార్య పద్మ కుమారులు అందుకు అంగీకరించడంతో జీవన్ దాన్ ట్రస్టు ద్వారా అవసరమైన వారికి గుండె కిడ్నీలు కాలేయం పిత్తాశయం ట్రాన్స్ ప్లాంట్ చేశారు తాను చనిపోతే కూడా మరో నలుగురికి ప్రాణం పోసిన శంకర్ మృతదేహానికి శుక్రవారం స్వగృహమైన బాచుపల్లి లో ఆశ్రునా యానాల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు అంతకుముందు అవయవ దానం చేసిన శంకర్ మృతదేహానికి కిమ్స్ వైద్యశాల సెక్యూరిటీ సిబ్బంది గౌరవ వందనం చేశారు

# దుబ్బాక క్రీడాకారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ

## రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి



దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక క్రీడాకారుల అభివృద్ధికి అన్ని విధాలుగా అండగా ఉంటానని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ శివసేన రెడ్డి తెలిపినట్లు దుబ్బాక మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ అన్నారు. శనివారం హైదరాబాద్ లో ని గచ్చిబౌలి ఇన్డోర్ స్టేడియం లో ప్రమాణ స్వీకారం సందర్భంగా దుబ్బాక మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ శివ సేన రెడ్డిని కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దుబ్బాక లో వివిధ క్రీడల్లో ఎంతో మంది నైపుణ్య క్రీడాకారులు ఉన్నారని వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. స్పందించిన ఆయన నైపుణ్యం ఉన్న క్రీడాకారులకు ఏళ్ల వేళలు అండగా ఉంటానని చెప్పినట్లు శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు సంగేపు తేజ మైనార్టీ యూత్ అధ్యక్షులు అన్వర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బంక చందు ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని సీఎం రిలీఫ్ ఫండ్ కింద 14 మంది లబ్ధిదారులకు మూడు లక్షల యాభై వేల రూపాయల చెక్కులు మంజూరు అయ్యాయని మండల కాంగ్రెస్ అధ్యక్షులు బంక చందు తెలిపారు. శనివారం కూచనపల్లి, గాంధీనగర్, పందిల్ల, పొట్లపల్లి, మడద, జిల్లెల్లగడ్డ, మీర్జాపూర్, మహమ్మదాపూర్, పోతారం, తోటపల్లి గ్రామాలలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశామన్నారు. అనంతరం మండల అధ్యక్షుడు బంక చందు మాట్లాడుతూ గత ప్రభుత్వం మండల కేంద్రానికి పిలుపించుకొని చెక్కులు పంపిణీ చేశారని, ఇప్పుడు ఉన్న ప్రజా ప్రభుత్వం గ్రామ, మండల స్థాయి నాయకులతో మా గ్రామానికి వచ్చి చెక్కులు ఇవ్వడం చాలా సంతోషకరమన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులతో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ కాంగ్రెస్ నాయకులు వెన్నరాజు, పొతుగంటి బాలయ్య, సంఘ కుమార్, తైలం విక్రమ్, గట్టు రాములు, బొంగోని శ్రీనివాస్, పోలు సంపత్, దానవేని రమేష్, మామిడి రాజు, మడప యాదవరెడ్డి, అలువోజు కుమారస్వామి,మాదాటి వెంకట్ రెడ్డి,బొమ్మగాని అంజయ్య, కట్కూర్ భాస్కర్ రెడ్డి, గాలిపల్లి శ్రీనివాస్, కల్లెపల్లి వెంకటస్వామి, దేవ సాని నరసింహారెడ్డి, రామగిరి కుమార్, రణధీర్, సంఘ శ్రీధర్, ఇంద్రసేనారెడ్డి, బొమ్మగాని హరిబాబు, బొమ్మగాని రాజు, ఏలేటి జగ్గారెడ్డి, దొంతర వేణి శ్రీనివాస్,తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షా నఉండే నాయకుని విమర్శిస్తే ఖబడ్దార్

## మండల అధ్యక్షుడు లింగారావు



కొండపాక మేజర్ న్యూస్ : ఏ పేద ప్రజలకు ఆపద వచ్చిన ముందుండి నేనున్నానని ముందుకు వచ్చి ఆదుకునే కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డిని విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసవి లింగారావు హెచ్చరించారు శనివారం మండల పరిధిలోని వెలికట్ట చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు మండల పరిధిలోని దమ్మక్కపల్లి గ్రామానికి చెందిన రైతు ఆత్మహత్య ప్రయత్నం చేసుకోవడానికి నరసారెడ్డి పై రుద్దడం సరి అయింది కాదని ఆయన అన్నారు ఎమ్మెల్యేగా పనిచేసిన నర్సారెడ్డి గజ్వేల్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు నర్సారెడ్డి ఎదుగుదల చూసి ఓర్వలేని కొందరు దుష్టశక్తులు ఆయనపై తప్పు ఆరోపణ చేస్తూ ఉండడం వారి పనిగా పెట్టుకున్నారని అలాంటివారికి త్వరలోనే తగిన బుద్ధి చెప్పగ తప్పదనించారు ఆ సత్య ప్రచారాలు చేసే వారి మాటలు ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశం యువజన అధ్యక్షుడు బట్ట పరశురాములు దుద్దెడ మాజీ సర్పంచ్ మహాదేవ్ పిఎసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్రావు నాయకులు సిద్ధులు నరేష్ కనకయ్య కొమురయ్య తదితరులు పాల్గొన్నారు

# కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఫ్రెషర్స్ డే



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శనివారం పాఠశాల ఎస్ ఓ స్వప్న అధ్యక్షతనగా 2024-25 ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రెషర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఎస్ఓ స్వప్న మాట్లాడుతూ పాఠశాలలో ఈ సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ విద్యా ప్రారంభమైన సందర్భంగా నూతనంగా వచ్చిన ఇంటర్మీడియట్ విద్యార్థులకు పెషర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ పై ఉపాధ్యాయులు పలు సూచనలు చేసినట్టు తెలిపారు. రాబోయే రోజుల్లో భవిష్యత్తులో ఇక్కడ ఉన్నత ప్రమాణాలు అందుకొని ఉన్నత స్థాయిలో ఉండే విధంగా విద్యార్థులు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డీజీపీని కలిసిన అంబాల మహేష్ గౌడ్




మద్దూర్/మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా నియమితులైన జితేందర్‌ను బీసీ సంఘర్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మండలంలోని అర్జున్ పట్ల గ్రామానికి చెందిన అంబాల మహేష్ గౌడ్ శనివారం డీజీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్‌కు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణా రాష్ట్ర నూతన డీజీపీ గా భాధ్యతలు స్వీకరించిన జితేందర్ తనదైన శైలిలో శాంతి భద్రతలను నెలకొల్పాలని మహేష్ గౌడ్ ఆకాంక్షించారు.శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ కీలకపాత్ర పోషిస్తుందని మహేష్ గౌడ్ పేర్కొన్నారు.

# వ్యాయామంతో రోగనిరోధక శక్తి మెరుగు

**– ఓపెన్ జిమ్ కు లక్ష విరాళం అందజేసిన కంటారెడ్డి తిరుపతిరెడ్డి**

రామాయంపేట మేజర్ న్యూస్: క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయవచ్చు భీఆర్ఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కాంటారెడ్డి తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న ఓపెన్ జిమ్ కు తన వంతుగా లక్ష రూపాయల విరాళం శనివారం రోజున అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారిన జీవనశైలితో శారీరక శ్రమ చాలా వరకు తగ్గిపోయిందని వాటిని దృష్టిలో పెట్టుకుని ప్రజల సౌకర్యార్థం గ్రామానికి చెందిన యువకులు ఆరోగ్యమే మహాభాగ్యం పేరిట ట్రస్టులు ఏర్పాటు చేసి ఓపెన్ జిమ్ కు విరాలలు సేకరించడం అభినందనీయమని వారికి ఎల్లవేళలా అండగా ఉండాలని అన్నారు. అలాగే వ్యాయామం చేయడం వలన శరీర దారుఢ్యం పెంపొంది ఆరోగ్య వంతంగా ఉంటారని తెలిపారు. అనంతరం విరాళా దాతకు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లి జితేందర్ గౌడ్, ఉమ్మడి మండలాల పిఎసిఎస్ చైర్మన్ లు బాపురెడ్డి, భాజే చంద్రం, బిఆర్ఎస్ నాయకులు బాల్ రెడ్డి, మహమ్మద్ గౌస్, చింతల స్వామి మావురం రాజు, సంఘ స్వామి, ఆరోగ్యమే మహాభాగ్యం ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

